Regd. No. H/NL 18

మందులషాపులకు

వెస్టుగ్యారిటీ 'మాదీఫలరసాయనం' (110 మి.లీ. 2/-) సౌభాగ్యశొంఠి (200 గ్రా. 3/-), 50% కమిషన్ పై సప్లయి చేయబడును. కనీస ఆర్డరు రు 100/- అడ్వాన్సు 15% అవసరం.

ఏ. యస్. ఫార్మా
రాయాజీవీధి, నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 35

శుక్రవారం 30-8-74

నెల్లూరు శ్రీ లీలామహల్ లో
30-8-74 శుక్రవారం నుండి

Screaming Target
స్క్రీమింగ్ టార్గెట్

గొప్ప యాక్షన్ కలర్ చిత్రం

# నెల్లూరులో బియ్యం శేరు రూ 2-65లు!

# అయినా దొరకని స్థితి: ప్రజల హాహాకారాలు!

** మా ప్రత్యేక విలేఖరి **

అన్నపూర్ణ యింటిలోనే అన్నం కరవైనట్లు, మొలగొలుకు బియ్యానికి జగత్ప్రసిద్ధమైన నెల్లూరులోనే కరవు, కటకట ఏర్పడింది. ధర మధ్యతరగతివారికికూడా అందుబాటుకాకుండాపోయింది. అలజడి, ఆందోళన, హాహాకారాలు మిన్నుముట్టుతున్నాయి. అసాధారణమైన, ఆందోళనకరమైన ఈ పరిస్థితిని ఎదుర్కోడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నదో తెలియదు.

ఈనాడు నెల్లూరులో మొలగొలుకు బియ్యం చిల్లరగా శేరు రూ 2-25 నుండి రూ 2-65 ల వరకు వుంది. మిల్లులో కట్టకొంటేనే రూ 2-25 అవుతున్నది. ఈరోజు ఉదయం విచారిస్తే 72 కిలోల బియ్యపుకట్ట రూ 160-00 అని చెప్పారు. చిల్లరగా రూ. 2-50, 2-65 అమ్మడంలో వింత ఏముంది? ధర రూ. 2-65 అయినా, బియ్యంబాగుంటే పరవాలేదు; నాశిరకంగా వున్నాయి.

ధర ఎక్కువైనా, పుష్కలంగా దొరకడంలేదు. ఏ అంగడిలో పట్టినా పుష్కలంగా వుండేది, ఇప్పుడు కొన్ని అంగళ్ళలో బియ్యమే వుండడంలేదు. కారణమేమిటో తెలియదు. సాధారణంగా చిల్లర అంగళ్ళకు, బయట చిల్లర వ్యాపారులనుండి ఎక్కువగా సరఫరా అవుతుంటాయి. పుట్టి, రెండుపుట్లు ధాన్యంకొని బియ్యం వేసుకుని అమ్ముకొని జీవించే చిల్లరవ్యాపారులు అసంఖ్యాకంగా వున్నారు. నెల్లూరుపట్టణ చిల్లరంగళ్ళకంతా వీరిదే సరఫరా. ఇప్పుడు వారినుండి బియ్యం సరఫరాకావడం నిల్చిపోయినట్లుంది. ఎందుకు నిల్చిపోయిందంటే రెండుకారణాలు ముఖ్యంగా కనబడతాయి. ధర పెరిగిపోయినందువల్ల చిల్లర వ్యాపారులు ధాన్యం కొనడం మానేశారు అంటారు. ఇంకో ప్రధానమైనకారణం– అధికార్ల దాడులు, నిర్బంధాలు ఎక్కువైపోయినందువల్ల, ఆ తాకిడికి తట్టుకోలేక విరమించుకున్నారు అంటారు. ఇది మాత్రం ముమ్మాటికీ నిజంగా కనపడుతుంది. టవునులో సైకిళ్ళ మీద వచ్చేబియ్యం మూటల దృశ్యం నెల్లూరులో సర్వసామాన్యం; ఇప్పుడు అవి మరుగైపోయాయి. స్వంతవినియోగానికి మిల్లునుండి ఒకబస్తా బియ్యం తెచ్చుకోవాలన్నా పోలీసు పట్టుకుంటుందని, వేధిస్తుందని భయపడుతున్నారు. ఒక చిల్లర వర్తకుడు ఈ భయాన్నే వెల్లడించాడు. బియ్యం తేవాలంటే పట్టుకుంటున్నారు; దానిలో వచ్చేలాభంకంటే పట్టుకుంటే వదిలించుకోవడం బాధగా వుంది; ఎందుకొచ్చిన గొడవని తేవడం లేదు అన్నాడు ఆ వర్తకుడు. చిల్లర వ్యాపారులనుండి ఎప్పుడైతే సరఫరా నిల్చిపోయిందో, టవునులో కటకట ప్రారంభమైంది. ఏనాడూలేనికొరత, ఏనాడూలేని ధర ఆకస్మికంగా ఏర్పడిందంటే, కారణం ఏదైనా, స్వేచ్ఛగా జరుగుతున్న సరఫరాకు అంతరాయం కలగడమే కారణం! అప్పు పెట్టము, అడుక్కతినగొట్టము అని అంటారే, ప్రభుత్వ ఆహారవిధానం ఆ విధంగా తయారైందా అనిపిస్తుంది. ఈ

—కొరవ 6 వ పేజీలో

గెల్వండి- రూ. 1600 ల విలువైన

బుష్ స్టీరియో రికార్డు ప్లేయర్ - 24 W.

2-9-74 తేదినుండి 5-10-74 తేది వరకు మీరు కొనే ప్రతి రూ. 25 ల వస్త్రాలకు ఒక ఉచిత గిఫ్ట్ కూపను యివ్వబడును.

డ్రా 10-10-74

చెల్లారామ్స్ షో రూమ్

సేల్సు గం. 9-30 నుండి 1-00 వరకు, గం. 3-00 నుండి 7-30 ల వరకు.

బ్లూ మూన్ టెక్స్
కాపువీధి, నెల్లూరు.
ఫోన్: 1039 - 1276.

# హైబ్రిడ్ సజ్జతో కష్టనష్టాలకు గురియై విసిగి వేసారిపోయిన నెల్లూరుజిల్లా రైతాంగానికి

# ఆశాకిరణం 'విజయ సజ్జ'

## కోవూరులో ఎకరాకు $1\frac{1}{4}$ పుట్టి పండింది!

హైబ్రిడ్ సజ్జతో కష్టనష్టాలపాలైన రైతాంగానికి ఒక ఆశాకిరణం కనుపిస్తున్నది. నిరంతరం కొనసాగుతున్న వ్యవసాయ పరిశోధన ప్రసరింపజేసిన కిరణం అది.

హైబ్రిడ్ సజ్జ పదినిమిదేళ్ళక్రితం ప్రవేశ పెట్టబడినప్పుడు విప్లవాత్మకంగానే వుండినది. అపిల్లలు పిగడడం, ఆ కంకులు కాయడం, ఆ పంటయివ్వడం అద్భుతంగానే వుండినది. క్రమక్రమేణా దానికి 'గ్రీన్ ఇయర్' (పిచ్చి) తెగులువ్యాపించింది, రెండు మూడేళ్ళుగా ఎక్కువై, ఇక దానిని వదలి పెట్టవలసిన పరిస్థితికి చేరుకున్నది. దురదృష్టవశాత్తూ మంచి మార్కెట్, ధర వచ్చిన సమయంలో, హైబ్రిడ్ విఫలం కావడం రైతుల దురదృష్టమనే చెప్పాలి.

హైబ్రిడ్ సజ్జ ప్రవేశపెట్టబడినప్పుడు ఎన్. ఎస్. సి. (నేషనల్ సీడ్స్ కార్పొరేషన్) ప్రాముఖ్యం అంతగాలేదు. సజ్జలో ఇప్పుడు నంబర్ వన్ అని నంబర్-1 ప్రాచుర్యం వుండినది. గన్నవరంకు చెందిన ప్లాంటు నాయకు క్షేత్రంలో తయారైన ఒక్కనాన్నే వ్యవసాయశాఖ సంపకం చేసింది. ఈ విలేకరి అప్పుడు ఈ ఒకటోనంబరు సజ్జను ఫిబ్రవరి ఒకటోతేది నాటుపోసివేస్తే, నేత్రపర్వంగా, హృదయరంజకంగా వచ్చింది పైరు. ఎన్నిపిల్లకలు, ఎన్ని కంకులు, ఎంతఎత్తు! అసలు బ్రతకడం, పెరగడమే విచిత్రంగా వుండినది. పది హేనురోజులయ్యేసరికి నేల కనపడకుండా కమ్మిపోయింది. ఆరు అడుగు కుపైన ఎదిగింది; మూరెడు పొడవు కంకులుకూడా తీసింది. ప్రతిగణుపుకు ఒక కంకివచ్చింది. మూడెకరాలు సాగుచేస్తే, గ్రీన్ ఇయర్ తెగులు మూడునాలుగుచోట్ల మాత్రమే కనపడింది అటువంటి సజ్జ, అభివృద్ధిచెంద వలసిందిపోయి, అణగారిపోయిందంటే విచారం కలుగుతుంది. ఇది ఈవిధంగా పతనమై పోవడానికి కారణాలు పరిశీలింపబడినాయోలేదో తెలియదు. గ్రీన్ ఇయర్ తెగులుకు వాతావరణమే కారణమా? విత్తనాలే కారణమా? అనేదికూడా తెలియలేదు.

మూడేళ్ళుగా రైతులు దెబ్బతినిపోతున్నారు; నూటికి తొంభైనుంది అప్పులుకూడా



కోవూరులోని విజయ సజ్జపైరు మధ్య సంభ్రమాశ్చర్యాలు కొలిపేస్తే భారీకంకులను పట్టుకొనివున్న కలెక్టరు కె. ఓబయ్య

రాక నష్టపడినారు. కొందరైతే దున్ని పారేసి వేరే పైర్లు పెట్టుకున్నారు. ఏడెనిమిదేళ్ళ క్రితం సజ్జలు పుట్టి రూ. 500లు; అదీ అతి కష్టంమీద కొనేవారు. ఎఫ్. సి. ఐ. వాళ్ళు దీనికి ధర నిర్ణయించి, కొనడానికి సిద్ధపడిన తర్వాత మార్కెటు, ధర నిలకడ ఏర్పడింది. ఈ సంవత్సరం పుట్టి రూ 2000 ల వరకు పెరిగింది. ధర వచ్చిన తర్వాతనే, తెగులొచ్చినా గిట్టుబాటయినా, హైబ్రిడ్ సజ్జమీద రైతుకు మోజు పోలేదు. ఆశచావక, అదృష్టంనాస్తి అయ్యే సరికి, అయోమయంగా ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నాడు రైతు. ఈ దశలో ప్రవేశించింది విజయ కాంపొజిట్ సజ్జ.

ఈసంవత్సరంకూడా జిల్లాలో హైబ్రిడ్ సజ్జ 35,000 ఎకరాలలో సాగుచేయబడినట్లు అంచనా. కాని గ్రీన్ఇయర్‌కు గురి కాని పైరేలేదు. తెగులు సోకని తట్టుకొని, నాలుగుగింజలు, రెండు రూకలు చూడగలిగిన అదృష్టవంతులను వ్రేళ్ళమీద లెక్కించవచ్చు. ఈ పరిస్థితిని గమనించే వ్యవసాయశాఖవాళ్ళు విజయ సజ్జను ప్రవేశపెట్టారు; ఈ సంవత్సరం దీనిసాగు ప్రయోగాత్మకంగానే జరిగింది జిల్లాఅంతా కలిసి 150 ఎకరాలు కాబోలు వేయబడినట్లుంది. వ్యవసాయశాఖాధికారులు విజయ సజ్జ క్షేత్రాన్ని కలెక్టరుకు మొన్న చూపించారు. పైరు, పంటచూస్తే ఊరట కలిగించేవిగా వున్నదనిపించింది.

హైబ్రిడ్‌సజ్జకు విజయసజ్జకు వున్న ముఖ్యమైన పోలికలు, తేడాలు ఇవి:

(1) హైబ్రిడ్‌లాగా విజయను ప్రత్యేకమైన విత్తనం అవసరంలేదు; పండేదానినే విత్తనంగా వాడుకోవచ్చు (2) విజయలో పిచ్చి తెగులు రాదావు రాదనిచెప్పవచ్చు. ఐదెకరాల క్షేత్రంలో ఎక్కడో రెండుమూడు చోట్ల పిచ్చికంకులు - అవి కల విరబోసుకున్న సమ్మేళలాగా కాక, చిన్నవిగా-కనబడ్డాయి. వాటిని పరిగణనకే తీసుకోవలసిన పనిలేదు. (3) హైబ్రిడ్ పండిన తర్వాతనే ఇదికూడా పండుతుంది. (4) హైబ్రిడ్ కంటె ఎక్కువ ఎత్తు ఎదుగుతుంది; అయితే హైబ్రిడ్ సజ్జవంటు పడుగ్రాసానికి పనికిరాదు; విజయదంటును పెట్టవచ్చు తింటాయట. (5) హైబ్రిడ్‌లోవున్న లక్షణం ఒకటి విజయలోలేదు. హైబ్రిడ్ ఇరవై పిలకలు కూడా పిగులుతుంది; విజయ వేసిన కర్ర వేసినట్టేవుంటుంది: కాకుంటే ఒకటి రెండు పిలకలు పిగలవచ్చు. దంటులావు; అదువెతల్పు విజయను ఎంత దగ్గరగా నాటుకుంటే, అంత ఎక్కువ ఫలితం వస్తుంది. (6) హైబ్రిడ్‌కు అవసరమైనంత రసాయనిక ఎరువు మీద దీనికి అవసరం వున్నట్లులేదు; పరిమితంగానేచాలు. మందుల వాడకం అవసరంలేదు; ముందు అవసరమవుతుందేమో చెప్పలేము. (7) హైబ్రిడ్ కంటె విజయలో కొట్టవచ్చినట్లుకనపడే ఒకలక్షణం - కంకినిడివి, లావు. ప్రక్కనున్న చిత్రంచూస్తే మీకే తెలుస్తుంది; 27 అంగుళాల పొడవున్న కంకి అది. అన్ని అదే పొడవులో వున్నాయనికాదు; అటువంటి భారీ కంకులు ఎక్కువగానే వున్నాయి. కోవూరులో కంకులనిడివి సగానరి 15 అంగుళాలని లెక్కడినారు.

—తరువాత 12వ పేజీలో

### నెల్లూరు జిల్లా పరిషత్

### టెండరు నోటీసు

నెల్లూరు జిల్లాపరిషత్ సెంట్రల్ డ్రగ్ మరియు మందుల స్టోరునందు ఈ క్రింద తెలియచేయబడిన వస్తువులు అమ్మకమునకు వున్నవి.

— వివరములు —


1) పింగాణి జాడీలు (పెద్దవి) (25 లీటర్లు అంతకుపైనపట్టునవి) ... 300 నం.
2) పింగాణి జాడీలు (మధ్యసైజు) (15 లీటర్లు పైన 25 లీటర్లు లోపు పట్టునవి) ... ... ... ... 100 నం.
3) కొయ్య పీపాలు (పెద్దవి) ... ... ... 10 నం.
4) "ఎవరి" (Weighing machine) ... 1 నం.
5) కొయ్య ర్యాకులు (Racks) ... ... ... 6 నం.

పైవస్తువులను కొనుగోలు చేయగోరువారు, వారివారి ధరలను సీలువేయబడిన కవరులందు, కవరులపై "సి. డి. ఎం. స్టోరు వస్తువులు కొనుగోలు చేయుటకు టెండరు" అని వ్రాసి కవరులను సెక్రటరీ, జిల్లాపరిషత్తు, నెల్లూరు వారికి తే 12—9—74 ది సాయంత్రము 4 గంటల లోపుల చేర్చవలెను. టెండరు ఫారములను వివరములతోసహా (Conditions) ప్రతి ఒక్కదానికి రూ 5/- లు చొప్పున జిల్లాపరిషత్ ఆఫీసునుండి ఆఫీసు పనివేళలలో చెల్లించిగాని, మనియార్డరుద్వారా చెల్లించిగాని, పొందవచ్చును. వచ్చిన సీల్డు టెండర్లు సెక్రటరీ వారిచేగాని లేక వారి అనుమతి పొందబడిన వారిచేగాని తే 12—9—74 ది సాయంకాలము 5 గంటలకు తెరువబడును. ధరఖాస్తుఫారముల వెల తిరిగి వాపసు చేయబడదు.

(సం) కె. సూర్యనారాయణ,
సెక్రటరి,
జిల్లాపరిషత్—నెల్లూరు.



5 ఎకరాలు 'విజయ సజ్జ' సాగుచేసిన కోవూరు రైతు వీమగ సుబ్బారావు



2. ౹౹. 3 అం. పొడవు కలిగిన విజయ సజ్జకంకి.

Allwyns Refrigerator

AVAILABLE IN ALL SIZES

MINY SNOW PRINCE QUEEN & KING

Authorised Dealers

BABU ELECTRONICS

KAPU STREET NELLORE.

PHONE: 1212



**Visvodaya College**

Venkatagiri Town

Nellore District.

Addmissions into B Sc., (English Medium) in M. P. C. and B. Z. C. Groups will be made from 3-9-74.

—Principal


నెల్లూరు సబ్ కోర్టులో

ఓ. ఎస్. నెం. 2/74

[illegible]

**In the Court of the District Munsif, Anantapur.**

O. S. No 156/ 3 E. P. 11/74

Between-

State Bank of India, Anantapur. — D. Hr

Vs

1. Bhimireddy M reddy 2. P. Chinnaiah, —J. Drs.

For the realisation of the decree amount in the above E. P., the property described in the schedule hereunder belonging to J. D. No 2 will be sold in public auction in the above court on 30-9-74 from 11 A. M. onwards. Intending bidders may participate subject to the conditions of the auction.

—Schedule—

Land situate in Danduvari palli, Anantapur taluk bearing S. No 114-2. Extent- 5 Ac 00 Cist Rs. 2-19. D. Hrs. Value- Rs 200/-

The property may be sold subject to mortgage dated 13-10-69 for Rs. 3000/- in favour of the Anantapur Co-operative landmortgage bank.

—D. D. Ramachandra Rao, Advocate.


శ్రీ విజయ ఫైనాన్సు కార్పొరేషన్

పొన్నలగడ్డవారివీధి — నెల్లూరు.

బెనిఫిట్ కం సేవింగ్సు స్కీము

34 వ డ్రా 30-8-74

1181 పల్లిరెడ్డి రామయ్య — కావలి.

988 కొత్తూరు వెంకటేశ్వర్లు-కండుకూరు

775 శ్రీనివాస క్రేకర్సు — నెల్లూరు.

1326 కరేటి చంద్రారెడ్డి— యల్లాయపాళెం

762 ఎ. శ్రీనివాసులు — నెల్లూరు.



**బలాదిలేహ్యం**

నరములబలహీనత, గుండెదడ, నిస్సత్తువ, [illegible]

400 గ్రాముల సీసా రు 14-50 లు

200 గ్రాముల సీసా రు 7-50 లు

అన్ని మందులషాపులలో దొరకును

జనార్దన ఆయుర్వేదనిలయం

కలువాయ నెల్లూరుజిల్లా, (ఆం. ప్ర)


కనిగిరి మునసబ్ మేజిస్ట్రేటు కోర్టులో

ఎస్. సి. 35/72 ఇ. పి. 36/73

[illegible]

# శివారెడ్డి పద్యాలు

## పొదలకూరు పొదలచాటు

విత్రవిశ్వ వయసు [illegible]
[illegible]
[illegible]
కలదు చెప్పవేగాని కళ్ళులేవు!

అతనూసి కెత్తు అంటుపోమంతేదు
[illegible]
లేదు, స్వానభవముతేని లోకులమాట
[illegible] లేదు విజము దాన్నా!

ఒంటరిగా కనిపిస్తే
కంటబడితె అతమనిషి [illegible]
గుంటకు మింటకు లాగడ?
[illegible]

పొదలకూరు న్యాసు పొన్నూరు సంబరి
[illegible]
[illegible]
[illegible]

[illegible]

## బియ్యంధర

(మొదటిపేజీకొరవ)

[illegible]

## వెంకటగిరి కాల్పులు

(5వ పేజీ కొరవ)

[illegible]

## జిల్లావార్తలు

(14వ పేజీ కొరవ)

[illegible]

### గూడూరు బస్టాండులో వృద్ధుని శవం

[illegible]

## నెల్లూరుముచ్చట్లు

(5వ పేజీ కొరవ)

### మరణాలు

[illegible]

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి | 1250-00 |
| దొంగనంబర్లు | | 1100-00 |
| నల్లులు | | 1650-00 |
| జొన్నలు | | 1800-00 |
| రాగులు | | 1400-00 |
| వేరుశనగకాయలు 10 కి. లో. | | 26-50 |
| బంగారు (సవరెత్తు) | | 370-00 |
| వెండి (10 గ్రా.) | | 12-00 |



Nellore Retreading Company

# నెల్లూరు రిట్రెడింగ్ కంపెని

## మా రీట్రెడ్ వల్ల మీరు ఎక్కువ లాభపడాలి!

నేను 1970 లో చదువు పూర్తిచేశాను; పరిపూర్ణమైన పోస్టు గ్రాడ్యుయేట్ ను కావడం నా ప్రారబ్ధంగా భావించాను. కాని నా ఈ సంతోషం స్వల్పకాలికమే అయింది. కారణమేమంటే చెయ్యడానికి పనేమీలేదు. రోజూ పనిలేదే పనిలేదే అనే అవ్యక్తమైన అసంతృప్తితో నిద్రపోవడం నాశిష్టంగా వుండేదికాదు.

ఈ పరిస్థితుల్లో నామిత్రుడు శ్రీ బి. కె. కృష్ణరావ్‌తో కలసి మద్రాసులోని అనమలైస్ రీట్రెడింగ్ కార్పొరేషను చూడడం తటస్థించింది. ఎందువల్లనో 'రిట్రెడింగ్' అనేమాట నన్ను ఆకర్షించింది. ఫ్యాక్టరీ చూసిన తర్వాత అదే మాదిరి ఫ్యాక్టరీని, అదేపరిమాణంలో నెలకొల్పాలనే సంకల్పం కలిగింది. నెల్లూరులో ఆ స్థాయిలో ఫ్యాక్టరీ స్థాపించాలంటే; మార్కెట్ పరిశీలన, అవసరాలను అవగాహన చేసుకోవలసిన అవసరం ఏర్పడింది. ప్రతిబస్ ఓనరును, లారీ యజమానిని కలుసుకున్నాను; రిట్రెడింగ్ అవసరాలను గూర్చి చర్చించుకున్నాము. ఇటువంటిఫ్యాక్టరీ అవసరమని ప్రతిఒక్కరూ అభిప్రాయం వెలిబుచ్చారు. ఎందువల్లనంటే, శాస్త్రీయంగా ఆధునిక పద్ధతుల్లో రిట్రెడ్ చేసి టైరుకు నూటికి నూరుపాళ్ళ గ్యారంటీ ఇవ్వగలిగిన ఫ్యాక్టరీ ఇక్కడ లేదు.

**కాటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎం. ఏ.**
( మేనేజింగ్ పార్ట్‌నర్ )


దేశ ఆర్థిక పురోభివృద్ధిలో రవాణా ప్రధానమైనపాత్ర వహిస్తుంది. వాహనాల సంఖ్యకూడా పెరిగిపోతున్నది. టైర్లధర కొనలేనంతగా ఆకాశానికెగసింది. అదృష్టవశాత్తు రిట్రెడింగ్ ఛార్జీలు కొత్తటైరు ధరలో మూడవవంతుకూడాలేదు. ఇంకా అదృష్టకరమైన అంశం ఏమిటంటే, శాస్త్రీయంగా రిట్రెడ్ చేయబడిన టైరు కొత్త టైరువలెనే పనిచేస్తుంది; అంతే మైలేజి యిస్తుంది. నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు శాస్త్రీయంగా, ఆధునికంగా మంచి రిట్రెడింగ్‌చేసే ప్లాంటు అత్యవసరమని గుర్తించాను.

ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని, రిట్రెడింగ్ పరిశ్రమను నెలకొల్పాలనే నా కృషికి సహాయపడవలసిందిగా నా మిత్రుడు శ్రీ బి. కె. కృష్ణరావ్‌ను అభ్యర్థించాను. ఆయన నన్ను అనమలైస్ రిట్రెడింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ కె. నిత్యానందంకు పరిచయంచేశారు. అప్పటినుండి ఒకమనిషి ఎదుటి మనిషికి సహాయం చేసే ఫలవంతమైన సహకారశకం ప్రారంభమైంది. ఈకృత్రిమ సంబంధపు రోజుల్లో ఇటువంటి సహకారం లభించడం కేవలం అసాధ్యమే! శ్రీ నిత్యానందం నాకు 'రిట్రెడింగ్' అంటే ఏమిటో అర్థం చేసుకునే అవకాశం కల్గించారు. యంత్ర పరిశ్రమదారులందరికీ నాకు పరిచయం చేశారు. ఎటువంటి అవసరాన్నయినా ఎదుర్కొనేటట్లుగా మా వర్కర్లకు శిక్షణ యిప్పించారు. తన వర్కర్లను కొందరిని శాశ్వతంగా పనిచేయడానికి నావద్దకు పంపారు.

నెల్లూరు, ప్రకాశంజిల్లాలకు ఈ పరిశ్రమ క్రొత్త. టైర్లధర అందుబాటులోని ఈ రోజుల్లో పాతటైర్లను కొత్తవాటితో భర్తీ చేయడం గిట్టుబాటుకానిపని. ఇంకా నష్టదాయకమైన విషయం– రిట్రెడింగ్‌లో గీతనియమాలు పాటించకుండా టైరు కేసింగును నాశనంచేసే రిట్రెడర్స్‌కు టైరును అప్పగించడం.

శాస్త్రీయంగా, ఆధునిక పద్ధతుల్లో రిట్రెడ్ చేయబడే టైరును, ఆరుఏడుసార్లు రిట్రెడ్ చేయవచ్చు. మా ఫ్యాక్టరీలో మేము చేస్తున్నది అక్షరాలా అదనే. ఛార్జీలు కాస్త తక్కువని, అశాస్త్రీయంగా అందరగా రిట్రెడ్‌చేసేవారికి టైర్లు పంపడం టైర్లను శాశ్వతంగా పాడుచేసుకోవడమేననే విషయాన్ని గుర్తించవలసిందిగా బస్సు, లారీ ఆపరేటర్లను, కారు ఓనర్లను కోరుతున్నాను. తమతమ టైర్లను మాకు పంపుటద్వారా మా సేవలను వినియోగించుకోవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను. మీ సేవ కొరకు మాకు సహాయపడండి! మా రిట్రెడ్‌వల్ల మీరు ఎక్కువ లాభపడాలనేది మా ఆశయం.





**నెల్లూరు రిట్రెడింగ్ కంపెని**
ఫ్యాక్టరి:
పాలిటెక్నిక్ ఎదురుగా, నెల్లూరు.
( ఫోను : కోవూరు 94 )
షో రూమ్
( కె. వి. ఆర్. ప్రక్కన )
పొగతోట ★ నెల్లూరు.
మీ రిట్రెడింగ్ ఆర్డర్లు మా షోరూమ్ లోనే యిచ్చి అక్కడే డెలివరి తీసుకోవచ్చు.
24 గంటలలో రిట్రెడ్ చేసి ఇవ్వబడును.

# రిట్రేడింగ్‌లో మా విశిష్టత

మా ఫ్యాక్టరీలో రిట్రేడింగ్ ఎంత శాస్త్రీయంగా, ఆధునికంగా, మానవ సహజమైన లోటుపాట్లకు, పొరపాట్లకు అవకాశం లేకుండా ఎంత క్రమపద్ధతిలో జరుగుతుందో ఈ క్రింది వివరాలను చదివితే మీకు బోధపడుతుంది.

### ఇన్‌స్పెక్షన్

ఇది తొలిదశ. రిట్రేడింగుకు టైరు రాగానే, స్ప్రెడర్‌తో టైరు పరిశీలించబడుతుంది. తర్వాత టైరు ఏ గ్రేడుకు చెందుతుందో నిర్ణయించబడుతుంది. ఎ, బి గ్రేడులు; పాక్షిక పూర్తిగా చేసేరిగా మూడు రకాలు. పాక్షికపూర్తిగా రిట్రేడ్ చేసే టైరుకు మేము గ్యారంటీ ఇవ్వము. ఎ, బి గ్రేడుల టైర్లకు మాత్రం మా గ్యారంటీ వుంటుంది.

### బఫింగ్

ఇన్‌స్పెక్షన్ పూర్తి అయిన తర్వాత టైరు బఫింగ్ విభాగానికి పంపబడుతుంది- 'జాబ్ కార్డ్' అనబడే టైరు తయారీ (మేక్), టైరుకు జరగవలసిన రిపేర్లు వగైరా వివరాలన్నీ జాబ్ కార్డులో వ్రాయబడతాయి. శిక్షణ పొందిన పనివాళ్ళు కేసింగ్ పైభాగపు రబ్బరును తొలగిస్తారు. క్రిందిచిత్రంలో దీనిని చూడవచ్చు.

### రిపేరింగ్

బఫింగ్ సెక్షన్‌నుండి టైరు రిపేరింగ్ షాపుకు తీసుకురాబడుతుంది. ఎక్కడ తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ తీసుకోబడి, అవసరమైన రిపేర్లన్నీ చేయబడతాయి. మా ఇన్‌స్పెక్షన్, రిపేరింగ్ సెక్షన్ ఎంత జాగ్రత్తగా పనిచేస్తుందో ప్రక్కచిత్రాన్ని చూడవచ్చు.

శాస్త్రీయమైన
ఆధునికమైన
రిట్రేడింగ్‌లో
వివిధ దశలో

### ట్రెడ్ బిల్డింగ్

ముఖ్యమైన విభాగం ఇది. రిపేరింగ్ సెక్షన్‌నుండి టైరు ఇక్కడకు వచ్చిన తర్వాత టైరు బయటి కేసింగు సైజును బట్టి, ఏ విధమైన రబ్బరు వాడాలో సెలక్టు చేయబడి, ట్రెడ్‌బిల్డింగ్ మెషీన్ సహాయంతో నిర్మించబడుతుంది. కుడివైపు క్రిందిచిత్రంలో మా ట్రెడ్‌బిల్డింగ్ విభాగాన్ని చూడవచ్చు.

### క్యూరింగ్


ట్రెడ్ బిల్డింగు విభాగంనుండి టైరు క్యూరింగ్ సెక్షన్‌కు పంపబడుతుంది. బాయిలర్‌నుండి నిరంతరాయంగా సరఫరా అయ్యే నిర్దిష్ట టెంపరేచర్ కలిగిన ఆవిరితో టైరు క్యూరింగ్ చేయబడుతుంది; టైరు తయారైపోతుంది. బిడ్డను తల్లి ఏవిధంగా కంటికి రెప్పలా చూస్తుందో, మేము టైరునూ ఆవిధంగానే చూస్తాము. ప్రక్క పేజీలోని చిత్రాల్లో మా బాయిలర్, క్యూరింగ్ విభాగాలను చూడవచ్చు.

### కోల్డ్ స్టోరేజ్

దీనిని ఎయిర్ కండిషన్డ్ గిడ్డంగి అనవచ్చు. రిట్రేడింగ్‌లో ఒక ముఖ్యమైన సూత్రం- ట్రెడ్ రబ్బరు, తదితర ముడి పదార్థాలు నిర్దిష్ట టెంపరేచర్‌లో ఎయిర్ కండిషన్డ్ గిడ్డంగిలో వుంచిరావాలి. అదేవిధంగానే రిట్రేడింగ్ అయినతర్వాత టైరును కూడా కనీసం 12 గంటలసేపు ఎయిర్ కండిషన్డ్ గిడ్డంగిలో వుంచాలి. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ రిట్రేడింగ్ కంపెనీకి లేని అధునాతనమైన ఎయిర్‌కండిషన్డ్ గిడ్డంగి మాకున్నదని తెలుపుటకు సంతసిస్తున్నాము. ప్రక్క పేజీలోని చిత్రంలో మా శీతల గిడ్డంగిని చూడవచ్చు.



ఇన్‌స్పెక్షన్, రిపేరింగ్ విభాగం



బఫింగ్ సెక్షన్: టైర్ బయటకేసింగును సుద్దంచేసేది ఇక్కడనే

నెల్లూరు రిట్రేడింగ్ కంపెని
దినదినాభివృద్ధి గాంచాలి!

శుభాకాంక్షలతో-

★

యాళ్ళ శేఖర్
డివిజనల్ మేనేజరు
యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
యూనిట్ : ఎం. ఎం. జి. ఐ.
16-22 వి జొన్నలగడ్డవారివీధి
నెల్లూరు - 524001

రిట్రేడింగ్ పరిశ్రమలో
నెల్లూరు రిట్రేడింగ్ కంపెనీ
ఆధిక్యతను, కీర్తిని పొందగలదని
మా శుభాకాంక్ష.

పినాకిని ఏజన్సీస్
ట్రంకురోడ్డు :: నెల్లూరు.



ట్రెడ్ బిల్డింగ్ సెక్షన్: సుద్దంచేసిన టైరుమీద కొత్తరబ్బరును ఎక్కించు విభాగం ఇది

## రీట్రెడ్ చేయు టైర్ల సైజులు

మేము రీట్రెడ్ చేయు టైర్ల సైజులను దిగువ ఇస్తున్నాము.

కార్లు

600 × 16 – జీపు
590 × 15 – అంబాసిడర్
520 × 14 – ఫియట్
520 × 13 – స్టాండర్డ్, హెరాల్డ్, మోరిస్
670 × 5 – ప్లిమత్ కార్లు

ట్రాక్టర్ ఫ్రంట్ టైర్లు

600 × 16
560 × 16
650 × 20

ట్రాక్టరు వెనుకటైర్లు

11.2 × 28 (10 × 28)
12.4 × 28 (11 × 28)
14.2 × 28 (12 × 28)

ట్రక్కులు

900 × 20
825 × 20
1000 × 20

వ్యానులు

700 × 15
700 × 16
750 × 16 (ట్రాక్టరు ట్రాలీ)
670 × 15

స్కూటర్లు

350 × 10 – లాంబ్రెట్టా
350 × 8 – వెస్పా



## విజయీభవ!

మిత్రులు
శ్రీనివాసులురెడ్డి, రఘునాథరెడ్డిగారల
కృషి విజయవంతం కావాలని

నా ప్రగాఢ వాంఛ



★

ఎన్. రామసుబ్బారెడ్డి, B.A
ఎస్. ఆర్. పురం
బస్ సర్వీస్




## నెల్లూరు రీట్రెడింగ్ కంపెనీకి

మా శుభాకాంక్షలు

▼

పి. రామారావు - ప్రొప్రయిటరు
**ఎం. ఎల్. టి. బస్ సర్వీస్**
నెల్లూరు.
(ఫోను : 281)



## ★ ప్రారంభోత్సవ చిత్రాలు ★



4 తేదీ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం జరుపుతున్న కలెక్టర్ శ్రీ కె. విజయ్య ఐ. ఎ. ఎస్., రాజ్యసభసభ్యులు శ్రీ బెజవాడ పాపిరెడ్డి, కంపెనీ మేనేజింగ్ పార్టనర్ శ్రీ కాటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారలు కూడా చిత్రంలో కలరు



ప్రారంభోత్సవానికి మద్రాసునుండి విచ్చేసిన ఆహూతులు–
ఎడమనుండి: శ్రీ బి. కె. కృష్ణరాజ్ (శక్తి షుగర్స్), శ్రీ ఆనమలై చెట్టియార్ (ఇండియాట్యూబ్స్)
శ్రీ కుమారవేలు, శ్రీ నిత్యానందం (ఆనమలయన్ రీట్రెడింగ్ కార్పొరేషన్)–
వీరితో మాట్లాడుతున్నవారు శ్రీ మోపూరు రామిరెడ్డి



రీట్రెడ్ అయిన మొదటి టైరును ఆవిష్కరిస్తున్న నెల్లూరుజిల్లా బస్‌ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కలవకూరు వెంకటరెడ్డి (కె. వి. ఆర్.)

